పుట్టగొడుగుల్లా మెడికల్ షాపులు

-విచ్చలవిడిగా ప్రమాదకర మందుల విక్రయం
-నకిలీ లైసెన్స్‌లతో మెడికల్ షాపుల ఏర్పాటు
-అద్దెకు ఫార్మసిస్ట్‌ల సర్టిఫికెట్లు

హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త

నగరంలో మెడికల్ దుకాణాలు కిరాణా దుకాణాలుగా మారుతున్నాయి. మెడికల్ షాపులను తెరవాలంటే కొన్ని అర్హతలు ఉండాల్సిన అవసరం ఉంది. అయితే కొంత మంది అక్రమార్కుల వల్ల ఎక్కడపడితే అక్కడ మెడికల్ షాపులు వెలుస్తున్నాయి. అంతే కాకుండా కొన్ని ప్రత్యేక మందులను వైద్యులు పెషెంట్‌కు రాసినప్పుడు మాత్రమే విక్రహించాల్సి ఉండగా విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తున్నారు. దీంలో కొందరు ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు. ఇటీవల నియంత్రణాధికారులు జరుపుతున్న దాడులలో విస్మయం కలిగించే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కొందరైతే ఏకంగా తప్పుడు పత్రాలతో మెడికల్ షాపులు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇలాంటి మెడికల్ షాపులు నగరంలోని అనేక ప్రాంతాల్లో వెలిసినా ముఖ్యంగా జన సమ్మర్థం ఉండే సికింద్రాబాద్, ఉప్పల్, బోడుప్పల్, అంబర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, ఎల్‌బీనగర్, ఓల్డ్‌సిటీలో ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం.

మెడికల్ షాపులో పనిచేసిన వారు....

ఎలాంటి అర్హతలు లేకుండానే మెడికల్ షాపులో పనిచేసిన వారే కొత్తగా మెడికల్ షాపులు తెరుస్తున్నారు. గతంలో మెడికల్ షాపులో పనిచేసిన అనుభవం ఉండడంతో కొత్తగా షాపులను తెరిచి అలవోకగా మందులను ఇస్తుండడంతో రోగులు, వారి బంధువులు మెడికల్ షాపులపై ఎలాంటి అనుమానం రావడం లేదని అధికారులు గుర్తించారు. మరికొందరేమో మెడికల్ షాపులకు అవసరమైన నకిలి పత్రాలను సృష్టిస్తున్నారు. ఇలాంటి వారు హోల్‌సేల్ వ్యాపారులతో అవగాహన కల్పించుకొని, కొందరు వైద్యులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. చిన్నచిన్న క్లీనిక్‌లు, ఆస్పత్రులు, నర్సింగ్‌హోంల వద్ద యజమాన్యాలతో కుమ్మక్కై వ్యాపారాలను జరుపుకుంటున్నారు. కుమ్మక్కైన వైద్యులు కూడా మెడిక ల్ షాపుల సూచనలమేరకు వారివద్ద ఉన్న మందులను రాస్తుండడంతో మెడికల్ షాపులు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి.

ప్రమాదకరమైన మందులను కూడా....

కేవలం కొందరు వైద్యులు మాత్రమే రోగులకు రాయాల్సిన మందులకు కూడా ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండానే పల్లెలు అమ్మినట్లుగా విక్రహిస్తున్నారు. ఇలాంటి మందులను కొందరు రోగులకు మాత్రమే సీనియర్ వైద్యులు రాస్తుంటారు. అలాంటి మందులు వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే వాడాల్సి ఉంటుంది. వాటిని కూడా విచ్చలవిడిగా విక్రహిస్తున్నట్లు సమాచారం. యాంటి బయోటిక్స్, పెయిన్ కిల్లర్ మందులు, కేన్సర్ మందుల, మంత్తు ఇంజక్షన్‌లు, నిద్రకు ఉపయోగించే మందులు జోరుగా అమ్ముతున్నారు. తెలిసి తెలియక వినియోగిస్తున్న మందుల వల్ల రోగులు దీర్ఘకాలికంగా రోగాలబారిన పడడం, కొన్నిసార్లు జీవితకాలం రోగాలకు గురికావడం, శరీరం చచ్చుపడిపోవడం లాంటి ప్రమాదాలు సంభవిస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి మందులను సప్లై చేసే హోల్‌సేల్ వ్యాపారులు కూడా కక్కుర్తి పడడం వల్ల సంభవిస్తున్న దారుణాలను అరికట్టడంలో మరింత దూకుడుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. చాలా వరకు ఫార్మసిస్టు లైసెన్సులు లేని మెడికల్ షాపుల యజమానులే ఇలాంటివాటికి పాల్పడుతున్నారని అరోపణలు ఉన్నాయి. కొన్ని రోజుల కిందట నగరంలోని ఓ మెడికల్ షాపుపై జరిపిన దాడిలో స్టిరాయిడ్స్, యాంటీ అల్సర్, సెక్స్ హార్మోన్‌ల మందులను పట్టుకున్నారు. వీటిని స్వాధినం చేసుకున్న అధికారులు వాటిని చూసి విస్తుపోయారంటే అవి ఎంత ప్రమాదకరమైనవో అర్థం చేసుకోవచ్చు.

జనరిక్ మందులు కూడా....

బడా కంపెనీల మందుల రేట్లు ఎంతో అధికంగా ఉంటుండగా జనరిక్ మందులు మాత్రం కారు చౌకగా దొరుకుతున్నాయి. వీటిని ప్రత్యేకంగా మెడికల్ షాపులను ఏర్పాటు చేసి విక్రహిస్తున్నారు. అయితే కొన్ని రోజులుగా జనరిక్ మెడికల్ షాపులో చౌకగా లభించే మందులు కూడా మాములు మెడికల్ షాపులలో విక్రహిస్తు దండుకుంటున్నారు. జనరిక్ మందులనే బడా కంపెనీల మందులని చెబుతూ వాటిని విక్రహిస్తూ రోగులను దోచుకుంటున్నారు. బడా కంపెనీల మందులు ఖరీదు ఎక్కువగా ఉండడంతో పాటు జనరిక్ మందులపై కూడా రేట్లు ఎక్కువగా ఉండి వాటిని కేవలం పదిశాతం, ఇరవై శాతం ఖరీదుకే విక్రహిస్తుంటారు. దీన్ని ఆసరా చేసుకొని మెడికల్ షాపుల యజమానులు జనరిక్ మందులపై ఉన్న రేటుకే వాటిని విక్రహిస్తున్నారు. దీంతో రోగులు నష్టపోవాల్సి వస్తోంది.

చెరువు చుట్టూ 'హైడ్రా'గస్తీ

-లేక్‌ప్రొటెక్షన్ ఫోర్స్‌తో పర్యవేక్షణ
-తొలిదశలో 70 చెరువుల్లో 700మంది
-మూడు షిఫ్టుల్లో నిఘా ఉండేలా చర్యలు
-ఓఆర్ఎర్ పరిధిలోని చెరువులన్నింటిపైనా ఫోకస్

హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త: చెరువులు ఆక్రమణలకు గురికాకుండా హైడ్రా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే తొలిదశలో 70 చెరువులకు ప్రత్యేకంగా 700 మంది నిఘా సిబ్బందిని నియమించాలని నిర్ణయించినట్టు అధికారులు తెలుపుతున్నారు. శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ భూముల ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో చెరువులు ఆక్రమణలకు గురికాకుండా అరికట్టేందుకు హైడ్రా ఈచర్యలను చేపట్టింది. ఈనేపథ్యంలోనే ఓఆర్ఆర్ పరిధిలోని చెరువుల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను, ఆక్రమణలను తొలగిస్తూ తీవ్రంగా హెచ్చరికలు జారీచేస్తూ వస్తుంది. ఓవైపు చెరువుల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తునే.. ఇక ముందు చెరువుల్లోకి ఎలాంటి కబ్జాలు, నిర్మాణాలు రా కుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇటీవల పోలీసు రిక్రూట్‌మెంట్‌లో 1,2,3 మార్కుల తేడాతో పోలీసుగా ఎంపికయ్యే అవకాశం కోల్పోయిన వారిని పిలిచి ఔట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగాన్ని కల్పించి, వారితో చెరువులపై నిఘా పెట్టాలని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ నిర్ణయించారు. ఓఆర్ఆర్ పరిధిలో దాదాపు 513 చెరువులు ఉన్నట్టు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. వీటిలో ప్రస్తుతం 70 చెరువుల్లో మొత్తం 700 మందిని ఎంపిక చేసి.. వీరిని మూడు షిఫ్టులుగా విధుల్లో ఉంటూ చెరువుల్లోకి ఎలాంటి ఆక్రమణలు, నిర్మాణాలు రాకుండా కాపలా పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఉదయం ఇద్దరు, మధ్యాహ్నం ఇద్దరు, రాత్రి ఇద్దరు ఇలా ఆరుగురు ఒక చెరువుకు కాపలాగా ఉంటారని, ఒక్కరు మాత్రం రిజర్వుగా ఉంటారని, ఒక్క చెరువుకు మొత్తం 7 మంది ఒక్కో చెరువుకు లేక్ ప్రొటెక్షన్ గార్డ్స్ కేటాయించి పకడ్బందీగా నిఘా పెట్టనున్నట్టు హైడ్రా అధికారులు తెలిపారు. అలాదగే స్థానికుల నుంచి కూడా వీరికి పూర్తి సహాయ సహకారాలు లభించేలా అక్కడి కాలనీ వాసులకు సూచనలు కూడా చేస్తున్నట్టు సమాచారం.

నిరంతరం గస్తీ..

చెవులకు కాపలాగా ఉండే సిబ్బంది వాటిల్లో మట్టి డంప్ చేయకుండా, చెత్త, ఘనవ్యర్థాలు పారబోయకుండా, నిర్మాణాలు, ఆక్రమణలు చెరువుల్లోకి చొచ్చుకురాకుండా ఉండేలా పర్యవేక్షించనున్నారు. గతంలో రాత్రిపూట చెరువుల్లో మట్టిని పారబోసి లేదా మట్టితో చెరువుచివర నింపి కబ్జా చేసిన పలు ప్రైవేట్ రియల్ ఎస్టేట్ కంపెనీలను దృష్టిలోపెట్టుకుని కమిషనర్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు వెల్లడిస్తున్నారు. ఎవరైనా, ఎప్పుడైనా.. టిప్పర్లు, ట్రాక్టర్లతో చెరువుల్లోకి వస్తే వారిని గుర్తించి మట్టి, ఘన వ్యర్థాలు, డంపింగ్ చేసే ప్రయత్నాలు చేసే వారిపై కేసులు నమోదు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ లేక్స్ ప్రొటెక్షన్ గార్డ్‌ను త్వరలోనే ఓఆర్ఆర్ పరిధిలోని అన్ని చెరువులకు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. నగర శివారులోని చెరువుల్లోనే అధికంగా ఈ పూడ్చివేతలు, ఆక్రమణలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఈ గార్డ్ ద్వారా వాటిని పూర్తి అరికట్టాలనిభావిస్తున్నట్లు తెలస్తుంది.

పాశ్చాత సంస్కృతి మోజులో పడొద్దు : గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

అత్తాపూర్ మార్చి15,ప్రభాతవార్త : రాష్ట్ర భారతీయ ఇతిహాస్ సంకలన్ సమితి ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ లోని తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ట్రెనింగ్ సెంటర్‌లో దక్షిణపద త్రూ థ ఏజెస్ గ్లోరియా ఆఫ్ భారత్ నేషనల్ సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం ఐఏఎస్, న్యూఢిల్లీ అభిసి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాల ముకుంద పాండే, పాట్నా హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్, నరసింహారెడ్డి హాజరైయ్యారు. నేషనల్ సెమినార్‌కు చేరుకున్న గవర్నర్‌కు భారతీయ ఇతిహాస్ సంకలన్ సమితి సభ్యులు ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి పురాతన ధర్మాన్ని మర్చిపోయిందని తెలిపారు. మన ధర్మం గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భవిష్యత్ తరాలకు భారతదేశ పురాతన ధర్మాన్ని వివరించాలని సూచించారు. కార్యక్రమంలో దేశ విదేశాల నుండి వచ్చిన భారతీయ ఇతిహాస్ సంకలన్ సమితి సభ్యులు పాల్గొన్నారు.

బుద్ధనగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే తలసాని

సంజీవరెడ్డి నగర్,మార్చి 15 ప్రభాతవార్త: సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగిస్తామని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుద్ధ నగర వాసులకు హామి ఇచ్చారు. శనివారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి బుద్ధ నగర్‌లో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ముందుగా బుద్ధ నగర్‌లో ప్రమాదకరంగా ఉన్న ఐరన్ విద్యుత్ స్థంబాలను తొలగించి సిమెంట్ పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా విద్యుత్ పోల్స్‌పై పెద్ద మొత్తంలో ఉన్న కేబుల్స్‌ను కూడా వెంటనే తొలగించాలన్నారు. అదే విధంగా బస్తీలో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలన్నారు. కమ్యూనిటీ హాల్‌కు విద్యుత్ సరఫరా లేదని, కిటికీలు దెబ్బతిన్నాయని, చిన్న చిన్న మరమ్మత్తులు చేయాల్సి ఉందని బస్తీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే కమ్యూనిటీ హాల్‌కు వెళ్లి పరిశీలించారు. అవసరమైన మరమ్మత్తులు చేపట్టడంతోపాటు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు. వర్షా కాలంలో బలో నాలాలో మురుగునీరు నిలిచిపో యి బస్తీ మొత్తం ముంపునకు గురౌతుందని, రిలియన్స్‌గల్లీలోని కలపడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, బస్తీ వాసులు ఎమ్మెల్యే తలసానికి విన్నవించుకున్నారు. దీనిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, డిసి రజనీకాంత్, డి.ఈ. వాసుదేవ్‌రెడ్డి, వాటర్స్‌వర్కు జిఎం. హరిశంకర్,ఎలక్రికల్ ఏఈ మౌనిక, స్ట్రీట్‌లైట్ ఏఈ సుష్మ, ఏఎం.హెచ్.ఓ.చద్రశేఖర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి మన్సూర్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావ్, నామన సంతోష్ మణికుమార్, సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, నర్సింహా, కట్ట బలరా మ్, పీ యూషగుప్త, బుడిగే శ్రీనివాస్ యాదవ్, గుడిగె శ్రీనివాస్ యాదవ్, వనం శ్రీనివాస్, బాసా,లక్ష్మి, బస్తీ అధ్యక్షుడు బాజీ బాబ, వినోద్, అనీల్, కృష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



బుద్ధ నగర్‌లో ప్రజా తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

కూకట్‌పల్లి రోడ్డు ప్రమాదం..
- డిజిటల్ ఉద్యోగి మృతి

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 15, ప్రభాతవార్త

హైదరాబాద్ కూకట్పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కూకట్‌పల్లి ముంబై రహదారిపై లారీ అతివేగానికి ఒకరు బలయ్యారు. కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్ నగర్ వద్ద కంటైనర్ లారీ స్కూటీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. మెట్రో పిల్లర్ నెంబర్ ఏ 681 వద్ద స్కూటీని కంటైనర్ లారీ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో అక్కడ భారీ ట్రాఫిక్ జామ్ అయ్యింది. తలపై నుండి లారీ వెళ్లడంతోనే ఆ వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు పోలీసులు. మృతి చెందిన వ్యక్తి డిజిటల్ ఉద్యోగి ఫణి రంజన్ (45)గా గుర్తించారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని ఫేక్ ఆఫర్ లెటర్లతో టోకరా...

గచ్చిబౌలి, మార్చి 15 ప్రభాతవార్త

ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి లక్షల్లో డబ్బు వసూలు చేయడంతో పాటు ఫేక్ అఫర్ లెటర్లతో మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన రాయదుర్గం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబందించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా మందమూరు పరిదిలోని అయోద్య నగర్‌కు చెందిన నర్రావుల గోపి(24) సులభంగా డబ్బు సంపాదించడం కోసం ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేయసాగాడు. ఇదే క్రమంలో ఓ ముగ్గురు బాధితులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఒక్కొక్కరికి 2.50 లక్షల చొప్పున మొత్తం 7.50 లక్షల రూపాయలకు బేరం మాట్లాడుకున్నాడు. ఈ మేరకు ముగ్గురు బాధితులు అడ్వాన్సుగా 2లక్షల రూపాయలు చెల్లించగా, వారికి నకిలీ ఆఫర్ లెటర్లు ఇచ్చాడు. బాదితులు సదరు ఆఫర్ లెటర్లతో సాఫ్ట్‌వేర్ సంస్థకు వెళ్లగా నకిలీ ఆఫర్ లెటర్లని తేలింది. దీంతో బాధితులు రాయదుర్గం పోలీసులను ఆశ్రయించగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని గోపిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

భూలక్ష్మి దేవాలయంలోని అకౌంటెంట్‌పై యాసిడ్ దాడి

సైదాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:

ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని భూలక్ష్మి దేవాలయంలో అకౌంటెంట్‌పై గుర్తు తెలియని వ్యక్తి యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. హోలి రోజు శుక్రవారం రాత్రి అకౌంటెంట్ నర్సింగ్‌రావు అలియాస్ గోపి(60) దేవాలయంలో విధి నిర్వాహణలో ఉన్నాడు. దేవాలయంలో కుర్చీలో కూర్చుని దేవాలయానికి సంబంధిన వివరాలు రాసుకుంటున్నాడు. ఇదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మాస్కు, టోపి ధరించి దిచక్ర వాహనంపై గుడికి వచ్చి తన బైక్‌ను పార్కింగ్ చేసి లోపలికి వెళ్లాడు. ఎదురుగా కనిపించిన పూజారిని దేవాలయానికి డోనేషన్ ఇవ్వాలంటే ప్రాసెస్ ఏంటని అడిగాడు. దీంతో లోపల అకౌంటెంట్ ఉంటాడని వెళ్లి అతన్ని కలవమని పూజారి చెప్పాడు. లోపలకు వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తి నేరుగా అకౌంటెంట్ దగ్గరకు వెళ్లి కొద్దిసేపు అతనితో ఏదో మాట్లాడుతూ ఒక్కసారిగా తనతో తెచ్చుకున్న యాసిడ్‌ను అతడి తలపై పోసి అక్కడ నుంచి పరారయ్యాడు. యాసిడ్ దాడికి గురైన నర్సింగ్‌రావు మంటతో విలవిలలాడిపోయాడు. దీన్ని గమనించిన భక్తులు, ఇతర సిబ్బంది నర్సింగ్ రావును సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా యాసిడ్ దాడి సమాచారం అందుకున్న పోలీసులు దేవాలయానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకుని నిందితుడిని పట్టుకోవడానికినప్రయత్నాలు మొదలు పెట్టారు. దేవాలయంలోని సిసి కెమరాల్లో నిందితుడి దాడి సంఘటన మొత్తం రికార్డు అయింది. పోలీసులు సిసి కెమరాల విజువల్స్‌ను పరిశీలిస్తూ నిందితుడి కోసం గాలింపు మొదలుపెట్టారు. భూలక్ష్మి దేవాలయంలో యాసిడ్ దాడి విషయం తెలుసుకున్న బిజెపి, హిందూ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుని నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆందోళనకు దిగారు.

కారుణ్య నియామాకాల ద్వారా రెగ్యులర్ ఉద్యోగాలు ఇవ్వాలి

ఆందోళన జరుపుతున్న కార్మికులు

కంటోన్మెంట్, మార్చి 15 ప్రభాతవార్తః

టీజీ ఆర్‌టీసీ ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ డిపో కమిటీ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌కు ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కాంగ్రేస్ కార్యకర్తలతో సమానంగా కఠిన మైన శక్తియుక్తులను దారపోసి మా శక్తికి మించి కుటుంబ సభ్యలతో, శ్రయోభిలాషులతో, బందు మిత్రులతో పాటు బస్సులో ఎక్కిన ప్రయాణికులతో కూడ కాంగ్రేస్ పార్టీకీ ఓటు వేయించి కాంగ్రస్ ప్రభుత్వం రావడానికి విశేష కృషి చేసిన ఆర్టీసీ కార్మికులు మా ప్రభుత్వం అంటూ ఎంతో సంబరపడ్డారు. కానీ కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు అయిన్నప్పటికీ ఎన్నికల మేని ఫేస్టోలో పెట్టిన కార్మిక సంఘాల పునరుద్దరణ అంశాన్ని ఇప్పటి వరకు అమలు చేయక పోవడాన్ని కార్మికులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఒక్కరుపాయి ఖర్చు లేని కార్మిక సంఘాలను వెంటనే పునరుద్దరించాలన్నారు, ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఉప ప్రధాన కార్యదర్శి పి.నగేష్ పటేల్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం సమస్యలు పరిష్కరించకపోతే విస్తృతస్తాయి జనరల్ బాడి మీటింగ్‌లో ప్రత్యక్ష ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు ఈ సమావేశానికి శ్రీనివాస్ అద్యక్షత వహించారు. కె.అంజయ్య, క్యామ నర్సింహ, పి.కత్తలయ్య, లింగారెడ్డి, క్రిష్ణార్జున్ రావు, శైలజ, శేషుబాయి తది తరులు పాల్గొన్నారు

విద్యకు బడ్జెట్‌లో 15 % నిధులు కేటాయించాలి

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విద్యను ఎమర్జెన్సీగా గుర్తించి రాష్ట్ర బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యకు కనీసం 15 శాతం నిధులను బడ్జెట్‌లో కేటాయించి, విద్య హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని వక్తలు కోరారు. పలు సంఘాల ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విద్యకు 15 శాతం నిధులు బడ్జెట్‌లో కేటాయించాలి' అనే అంశంపై జరిగిన సదస్సులో ఎంవి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్‌రెడ్డి, రైతు వేదిక నాయకుడు కన్నెగంటి రవి, వివిధ సంఘాల నాయకులు ప్రసన్న హరికృష్ణ, శంకర్, గోవర్ధన్ తదితరులు మాట్లాడారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ విద్యకు సంబంధించి అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా అసలు విద్యా శాఖకు మంత్రినే నియమించలేకపోయిందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కరువైనాయని, అనేక పాఠశాలలు మాతపడుతున్నాయని, ఆడపిల్లలకు బాత్‌రూంలు కూడా లేని పాఠశాలలు అనేకం ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని, విద్య హక్కుచట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, మూసివేసిన పాఠశాలలను తెరిపించాలని వారు డిమాండ్ చేశారు.

సదస్సులో మాట్లాడుతున్న శంకర్

అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన అధికారులు

గాయిత్రినగర్‌లో రాధాకృష్ణ రెసిడెన్సీలోని సెల్లార్‌లో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు.

యూసుఫ్‌గూడ, మార్చి 15, ప్రభాతవార్త : ఎలాంటి అనుమతులు లేకుండా అపార్ట్‌మెంట్ లోని పార్కింగ్‌లో ఓ బిల్డర్ అక్రమ నిర్మాణాన్ని చేపట్టగా నివాసితుల ఫిర్యాదు మేరకు జీహెచ్ ఎంసీ అధికారులు కూల్చివేశారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయిత్రినగర్‌లో రాధాకృష్ణ రెసిడెన్సియిల్‌లో బిల్డర్ నివాసితులకు పార్కింగ్ స్థలం కేటాయించకుండా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణం చేపట్టారు. దీంతో నివాసితులు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేయగా శనివారం స్థలాన్ని పరిశీలించి అక్రమ నిర్మాణాన్ని పూర్తిగా తొలగించారు. అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించభోమని అధికారులు సదరు బిల్డర్‌కు సూచించారు.

హత్యకు పాల్పడిన నిందితుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఎసిపి మనోజ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డి

సైదాబాద్ మార్చి 13 ప్రభాతవార్త: దుకాణం ముందు కుర్చీలు వేయవద్దన్నందుకు ఓ వ్యక్తిపై దాడికి పాల్పడి హత్య చేసిన నిందితులను కాంచన్‌బాగ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రాయణ గుట్ట ఎసిపి కె.మనోజ్ కుమార్, కాంచన్ బాగ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డితో కలసి దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. హఫీజ్‌బాబానగర్ నివాసి జకీర్ ఖాన్(53) సి బ్లాక్‌లోని కూబా మజీదు సమీపంలో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ దుకాణం పక్కనే ఫహీమ్ అనే వ్యక్తి పాన్ షాపును నిర్వహిస్తున్నాడు. పాన్ షాపులకు వచ్చే కస్టమర్లకు జకీర్ ఖాన్ కిరాణా దుకాణం ముందు అడ్డుగా కుర్చీలు వేస్తుండడంతో అలా వేయవద్దని ఫహీమ్, అజీమ్‌లకు జకీర్ ఖాన్ చాలా సార్లు చెప్పాడు. అయితే జకీర్ మాటలు పట్టించుకోకుండా వారు అతని దుకాణం ముందు అడ్డుగా కుర్చీలు వేస్తూనే ఉన్నారు. అంతేగాకుండా తమకు అడ్డు చెబుతున్న జకీర్‌కు ఎలాగైనా బుద్ధి చెప్పాలని సమయం కోసం వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12వ తేదీ అర్ధ రాత్రి సమయంలో తన కిరాణా దుకాణం ముందు అడ్డుగా పాన్‌షాప్‌కు చెందిన కస్టమర్లు చాలా మంది కుర్చీలలో కూర్చుని ఉండడం గమనించిన జకీర్ ఖాన్ తన దుకాణానికి అడ్డుగా ఉన్న కుర్చీలను తీసివేయాలని కోరాడు. ఒకటి రెండు కుర్చీలను అతనే నెట్టి కింద పడేశాడు. దీంతో ఒక్కసారిగా నిందితులు మీర్జా ఫహీమ్ బేగ్(24), మీర్జా అజీమ్ బేగ్(27), ఖుర్షాన్‌తో పాటు మరి కొందరు జకీర్‌పై దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా జకీర్ మృతి చెందాడు.

జకీర్ ఖాన్ కుమారుడు జుబేర్ ఖాన్ ఫిర్యాదు మేరకు కాంచన్‌బాగ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరిపి నిందితులు మీర్జా ఫహీమ్ బేగ్, మీర్జా అజీమ్ బేగ

పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం

- బండ్లగూడ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ కార్పోరేషన్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర దృశ్యం

నార్సింగి, మార్చి 15 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని 13.వ,డివిజన్‌లోని పీరంచెరువు, 14.వ,డివిజన్‌లోని హర్షహైట్స్, 15.వ,డివిజన్‌లోని శాంతినగర్ కాలనీలలో పారిశుద్యం సిబ్బందితో కలిసి మ్యాన్‌హోళ్లు, డ్రైనేజి పైప్‌లైన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలని, ఇంటిలోని చెత్తను ఆటోలలో వేయాలని సూచించారు. ఆస్థి పన్నులు చెల్లించని ప్రజలు వెంటనే చెల్లించి, కార్పోరేషన్ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. డ్రైనేజి పైప్‌లైన్‌లను, మ్యాన్‌హోళ్లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయించి మురుగునీటి ఇబ్బందులు తలెత్తంకుండా చూస్తున్నామన్నారు. ప్రజలు సహకరిస్తేనే కార్పోరేషన్ అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. సిబ్బంది అంతా అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అక్కడక్కడ నీటి సమస్య ఉందని ప్రజలు నా దృష్టికి తీసుకు వచ్చారని, జల మండలి అధికారులతో మాట్లాడి నీటి ఇబ్బందులు రాకుండా చూస్తానని పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హక్కుల చట్టాలపై అవగాహన కల్పించాలి

ఆస్రా వ్యవస్థాపకుడు హబీబ్ సుల్తాన్ ఆలీ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న హబీబ్ సుల్తాన్ ఆలీ

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: వినియోగదారుల హక్కుల చట్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృతంగా అవగాహన కల్పించాలని అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెరస్పాన్సిబిలిటి అండ్ అవేర్నస్ (ఆస్రా) విజ్ఞప్తి చేసింది. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆస్రా వ్యవస్థాపకులు, సుప్రీంకోర్టు న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ, అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. తమ సంస్థ ప్రారంభమైననాటి నుంచి నేటి వరకు ఎన్నో కేసులు పరిష్కారించి, వినియోగదారులకు విశేషమైన సేవలు అందించడం జరిగిందని చెప్పారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సవాళ్ళు, చట్టాలు అమలును మరింతగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాలకులు, వ్యాపార సంస్థలు, వినియోగదారులు కలిసి న్యాయమైన మార్కెట్ వాతావరణాన్ని నిర్ధారించాల్సిన బాధ్యత ఉందని ఆయన గుర్తు చేశారు. వినియోగదారులకు వారి హక్కులపై అవగాహన కల్పించేందుకు వర్కషాప్‌లు, ప్రచారాలు నిర్వహించాలని, ఫిర్యాదుల పరిష్కార విధానం, వినియోగదారులకు కోర్టుల్లో వేగంగా వివాదాల పరిష్కారానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేష్‌గుప్తా, జాతీయ లీగల్ కో-ఆర్డినేటర్, అడ్వకేట్ హరికుమార్, శివకుమార్, వైస్-ప్రెసిడెంట్ శ్రీధన్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరేష్, పిఆర్‌ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నేతలు

కంటోన్మెంట్, మార్చి 15 ప్రభాతవార్తః
సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణకు చట్టం తీసుకువస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇటిక శ్రీకిషన్ మాదిగ మాదిగ డిమాండ్ చేశారు.కంటోన్మెంట్ బోయినపల్లి మార్కెట్ సెంటర్లో, అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో నిరసన ధర్నాను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మంద మధుకర్, అజిత్ కళ్యాణ్, మధు, బాబెందర్, జగదీష్, రాజు, విష్ణు, శీను, బాలు తదితరులు పాల్గొన్నారు.

అద్భుతంగా సాగిన శాస్త్రీయ నృత్య సంగమ కేళి

కళాకారులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: భారతీయ శాస్త్రీయ నృత్య ప్రక్రియలకు శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ వేదిక ఇనది. ప్రముఖ నాట్య శిక్షణా సంస్థ కథక్ కళా క్షేత్ర అధినేత పండిట్ అంజుబాబు నిర్వహణ లో కళా పోషకుడు సారిపల్లి కొండలరావు సహకారం తో నృత్యాంజలి పేరిట భారతీయ శాస్త్రీయ నృత్య మహోత్సవం జరిగింది. మృణాళిని శిష్య బృందం ముందుగా 'కొలువై వున్నాడే దేవ దేవుడు' అంశాన్ని కన్నుల పండుగగా నర్తించి 'తిల్లాన'ను శాస్త్ర బద్ధం గా ప్రదర్శించారు. మాస్టర్ సాయి వేదాంత పేరిణి నాట్య అంశం లో 'త్రి లింగ తత్వాన్ని తాండవం'తో ప్రేక్షకులకు ఉత్తేజం కలిగించారు. కథక్ అంజి బాబు శిష్యురాలు కైవల్య కథక్ ప్రక్రియలో 'లాస్య నర్తనం' తో ఆకట్టుకుంది. ప్రియంకా మిశ్రా శిష్యురాలు రమ్య ఒడిస్సీ నాట్యం తో ప్రశంస పొందారు. చివరగా గౌతమి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ప్రశంసనీయం. గురురాజ్ శిష్యుడు మేధన్ రాము శిష్యుడు మోక్షుత్ డ్రమ్స్ విన్యాసం తో అలరించారు.అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ, కళ పత్రిక సంపాదకుడు మహ్మద్ రఫీ, కళా విపంచి సంస్థ అధ్యక్షులు నరసింహా రావు, నాట్య గురువు నిర్మల ప్రభాకర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని నాట్య ప్రక్రియలతో వొక వేదిక పై కథక్ అంజి బాబు తెచ్చారని ప్రశంసించారు. సంస్థ స్థాపకుడు అంజి బాబు మాట్లాడుతూ పలువురు కళా కారులకు వేదిక కల్పించటం కోసం ప్రతి నెలా నృత్యాంజలి నిర్వ హిస్తున్నమని తెలిపారు.

ఉత్తరాది రాజకీయ మాఫియాను అడ్డుకోవాలి

-డిబిపి అధ్యక్షుడు వడ్లమూరి హెచ్చరిక

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: ఉత్తరాది రాజకీయ మాఫియా ఆధిపత్యాన్ని అడ్డుకొకపోతే దక్షిణాది రాష్ట్రాలకు బానిసత్వం తప్పదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ చెప్పారు. దక్షిణాది ద్రావిడ ఉద్యమానికి ప్రధాన కేంద్రంగా ఉన్న తమిళనాడు ప్రజలను అనాగరికులు అంటూ పార్లమెంట్‌లో తమిళ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కే ంద్ర మంత్రి వీరేంద్ర ప్రధాన్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం నాడిక్కడ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందీ భాషాను బలవంతంగా దక్షిణాది రాష్ట్రాలపై రుద్దే ప్రయత్నాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి రాష్ట్రానికి మాతృభాషా ఉంటుందని, దాని తర్వాతనే అంతర్జాతీయ స్థాయిలో ఇంగ్లీషు రెండో భాషగా చలామణిగా ఉందన్నారు. ఉత్తరాది రాజకీయాధిపత్యం వారి భాష హిందీని బలవంతంగా రుద్దడం వల్ల 25 ప్రాంతీయ భాషలు ఉనికి కోల్పోయారన్నారు. దేశానికి జాతీయ అదాయంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి 50 శాతం వరకు కేంద్రానికి అదాయం వస్తున్నదని, కాని దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం 5 శాతం నిధులు కూడా కేటాయించడం లేదని, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి అమిషా నే తృత్వంలోని ఎన్డీఎ ప్రభుత ం నిధులు కేటాయించకుండా తీవ్ర వివక్ష చూపుతున్నదని ఆయన ఆరోపించారు. ఆర్ఎస్ఎస్, బిజెపి కాషాయి మాఫియా ఉత్తరాధి ఆదిపత్యాన్ని, వారి దోపిడీని ప్రశ్నిస్తున్నందుకే తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌పై అవమానకర వ్యాఖ్యలు ఎన్డీఎకు రాజకీయ బ్రోకర్లుగా ఉన్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు టిడిపి, జనసేన పార్టీలు, తెలంగాణలోని బిజెపి ఓబిసి జాతీయ అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్ తదితరులు తమిళ ప్రజల ఆత్మ గౌరవానికి, వారి మాతృభాషకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రకటించిన విధంగా దక్షిణాది రాష్ట్రాలకు హైదరాబాద్ కేంద్రంగా దేశానికి రెండో రాజధానిగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సిఎం మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

-అన్ని ఉద్యోగాల్లో మాదిగలకు న్యాయం చేయాలి

-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, గజ్జెల రాజశేఖర్ మాదిగ

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు అసెంబ్లీ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయడం దారుణమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ విగ్రహం నుంచి సుందరయ్య పార్కు వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సభలో గోవింద్ నరేశ్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంతో పాటు అన్ని ఉద్యోగాల్లో మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఆగస్టు 1 న ఇచ్చిన తీర్పును స్వాగతించిన సిఎం ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింప చేస్తామని అసెంబ్లీలో హామీనిచ్చి ఆ హామీని అమల్లోకి తీసుకురాకుండా టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసి మాదిగలకు అన్యాయం చేయడం జరిగిందని, ఇప్పుడు ఒకవైపు 17వ తేదీన అసెంబ్లీలో చట్టం చేస్తామని చెబుతూనే మరోవైపు వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ పరీక్షల ఫలితాలు విడుదల చేస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాడని అన్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ ఉద్యోగాలన్నీ మాల సామాజిక వర్గానికి దోచిపెట్టడానికే రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని, ఇప్పటికే ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిన మాదిగలకు మరొకసారి గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాల్లో అన్యాయం చేయాలని చూడడం అనేది దుర్మార్గమైన చర్య అని అన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఆ చట్టాన్ని వెంటనే అమలులో తీసుకురావాలని, వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ అవకాశాలన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకువచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హైదారాబాద్ జిల్లా ఇంచార్జ్. బొర్రా భిక్షపతి మాదిగ, ఎంఎస్‌పి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టివి నరసింహ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి. డప్పు మల్లికార్జున్ మాదిగ, సీనియర్ నేతలు గండి కృష్ణ మాదిగ, చిలక ఎల్లయ్య మాదిగ, రాంనగర్ డివిజన్ అధ్యక్షులు. ముచ్చనపల్లి రాములు మాదిగ, తొట్ల గోపి మాదిగ, కుమ్మరి శ్రీనివాస్ మాదిగ, అమ్మగూడెం దశరథ్ మాదిగ, ఇల్లెందుల ఎల్లయ్య మాదిగ,రేపుల వివేక్ మాదిగ, ఎ.సాయిలు మాదిగ, లక్ష్యం గళ్ళ నరసింహారావు మాదిగ, బండారి యాదగిరి మాదిగ, గంగాధరి మహేష్ కుమార్ మాదిగ, పాపిడి రాజు మాదిగ, సంతోష్ కుమార్ మాదిగ, మేకల రాజు మాదిగ, దేశ్ పాండే నాగరాజు మాదిగ, రమేష్ మాదిగ, నంది జీవన్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ కస్టడీలో మృతి చెందిన సంపత్ కుటుంబానికి న్యాయం చేయాలి

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: సినిమా నటుడికి, రాజకీయ నాయకులకు ఒక న్యాయం, సాదారణ బిసి ఎ వడ్డెర కులానికి చెందిన యువకుడికి ఒక న్యాయమా అని బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ ప్రశ్నించారు. శనివారం బిఎల్‌పి రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో దండి వెంకట్ ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా అంతర్గాం గ్రామానికి చెందిన అలకుంట సంపత్ జగిత్యాల, నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసుల కస్టడీలో మృతికి కారణమైన పోలీసులపై హత్యా నేరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం గ్రామానికి చెందిన అలకుంట సంపత్ గల్ఫ్ దేశాలకు మ్యాన్ పవర్ సప్లై లైసెన్స్ తో కొంత మంది వ్యక్తులకు గల్ఫ్ దేశాలకు పంపారని వారికి గల్ఫ్ లో సరైన ఉపాధి అవకాశాలు కల్పించలేదని సంపత్ పై నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు చేస్తే సంపత్ ను అరెస్టు చేసి రిమాండ్ చేసిన పోలీసులు మళ్లీ కోర్టు ద్వారా కస్టడీకి తిసుకోని తీవ్రంగా మానసిక, భౌతికంగా హింసించడం వల్లే సంపత్ మృతి చెందారని బంధువులు చెస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత పోలీస్ అధికారులను డిస్మిస్ చేసి హత్య నేరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు. పోలీసులు సంపత్ ను కస్టడీకి అడిగినప్పుడుసంపత్ కుటుంబ సభ్యులకు గాని ఆయన న్యాయవాదిగాని ఎందుకు సమాచారం ఇవ్వాలనేదని దండి వెంకట్ ప్రశ్నించారు. చట్టాన్ని ధిక్కరించిన నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులపై హత్య నేరం కింద కేసు నమోదు చేసి, సంపత్ కుటుంబ సభ్యులకు యాభై లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ,ఎస్టీ ఎమెల్యేలు నిధుల ఖర్చు పై అసెంబ్లీలో చర్చించాలి

-గద్దర్ పౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి సూర్య కిరణ్

ప్రసంగిస్తున్న గద్దర్ పౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్య కిరణ్

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:
ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద ఎస్సీ ఎస్టీ ల సంక్షేమం కొసం కేటాయించిన నిధుల ఖర్చుల పై ఎస్సీ ఎస్టీ శాసన సభ్యులు అసెంబ్లీలో చర్చించాలని గద్దర్ పౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్యకిరణ్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అధ్యక్షతన ఎస్సీ, ఎస్టి ప్రత్యేక అభివృద్ధి నిధుల పై శ్వేత పత్రం ప్రకటించాలని రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గద్దర్ పౌండేషన్ వ్వవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్యకిరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ఇచ్చిన ఎన్నికల హమి లను అమలు చేయకపొవడం రాజ్యాంగ వ్యతిరేక చర్య అన్నారు. బడ్జెట్ ను విద్య,వైద్య రంగాలకు చెవేళ్ళ డిక్లరేషన్ ను అమలు చేయాలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ ను విడుదల చేయాలన్నారు. ఎస్సీ ,ఎస్టి ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం కింద కేటాయించిన నిధుల ఖర్చు పై శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఎస్ డిఎఫ్ చట్టం ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం నిధుల కేటాయిస్తున్నప్పటికి ఖర్చు అంతంతా మాత్రమెనన్నారు. పీపుల్స్ మానిటరింగ్ కన్వీనర్ ఎస్.శివలింగం మాట్లాడుతూ నిధుల ఖర్చు కాకపొవడంతో ఎస్సీ ఎస్టీ ల అభివృద్ధి పై నీలి నీడలు కమ్ముకున్నాయన్నారు..సంక్షేమ హస్టళ్ళ కు స్వంతభవనాలు లేవన్నారు. ప్రవేట్ భవనాలలో కనీస వసతులు కరువై కొనసాగుతున్నాయన్నారు. గురుకులాలకు సైతం స్వంత భవనాలు లేవన్నారు. అంబేద్కర్ విద్యానిధి ,. విద్యార్థులకు స్కాలర్ షిప్ లు,పిజు రియంబర్స్ మెంటు అందడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేవుఅంబేద్కర్ ఆభయ హస్తం జాడలేదు.కల్యాణ లక్ష్మీ కనికరించడం లేదు.అట్రాసిటి బాధితులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించడం లేదన్నారు. గిరిజన శక్తి వ్వవస్థాపక అధ్యక్షుడు వెంకటేష్ చౌహాన్, మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్, తెలంగాణా వ్వవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ కెవిపియస్ రాష్ట్ర నాయకులు దశరథ్, సామాజిక కార్యకర్త మామిడి నారయణ,సైంటిపిక్ స్టూడెంట్స్ యూనియన్ కార్యదర్శి డి. మోహన్,డిబిఎఫ్ నాయకులు చుంచు రాజేందర్, దాసరి ఎగొండ స్వామి,బ్యాగరి వేణు,పులి నవిన్ కుమార్, పరమేశ్వరి ,రమ,ఉమ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అత్తాపూర్ మార్చి15,ప్రభాతవార్త :
తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకున్నారు.అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వెంకటేశ్వర స్వామి ఆశిస్సులు నియోజకవర్గం ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కొరుకున్నట్లు తెలిపారు.

తిరుమలలో కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

-దోషులను కఠినంగా శిక్షించాలి

-తెలంగాణ భవన నిర్మాణాల జెఎసి డిమాండ్

కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని సమర్పించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:
ఎస్ఎల్‌బిసి టన్నల్ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకి కోటి రూపయాల చోప్పున పరిహారం ఇచ్చి ఆదుకోవాలి, కారకులపై చర్యలు తీసుకోవాలి,ముఖ్యమంత్రి వెంటనే కార్మిక శాఖ ని ప్రత్యేకంగా మంత్రిని కేటాయించడంతో పాటు కార్మిక శాఖ సంక్షేమ బోర్డులో కార్మిక సమస్యలు పరిష్కరించాలి రాష్ట్ర కనీస వేతనాల సలహాబోర్డు పూర్వ చైర్మన్ నారాయణ డిమూండ్ చేశారు. శనివారం అఖిల పక్ష ట్రేడ్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న నేతలంతా ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఎస్ఎల్‌బిసి సంఘటన,భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి అవక తవకలపై , పెండింగ్‌లో ఉన్నా సమస్యలపై చర్చించారు. ప్రభుత్వం నిర్లక్షం కారణంగానే ఎస్ఎల్‌బిసి ఘటన జరిగిందన్నారు.భాదితులను ఆదుకుని కుటుంబానికి కోటి రూపాయిలు నస్ట పరియారం చెల్లించాలన్నారు. కార్మిక శాఖను ప్రత్యేకంగా మంత్రి కి అప్పచెప్పలని, పెండింగ్ లో ఉన్న 11 లక్షల లేబర్ కార్డులను వెంటనే రెన్యూవెల్ చేయాలని, ప్రభుత్వ సొమ్మును వృధా చేసే పతకాలు వెంటనే నిలిపివేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కార్మిక శాఖను భ్రష్టు పట్టించారన్నారు.నేలల తరబడి క్లయిమ్స్ నిలిచిపోయాయని, కాంట్రాక్టర్లకు మేలు చేస్తున్నారన్నారు. బిఓసీ సలహా బోర్డు నియమించాలన్నారు.ఆన్‌లైన్ సేవలు పునరుద్ధరింపాలన్నారు. సమావేశనంతరం కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు వంగూరు రాములు, కోటంరాజు,ఐఎఫ్‌టియు, బిసిడబ్ల్యు ప్రధాన కార్య దర్శి అనురాద, రవి,చంద్రమోళి,లక్ష్మణ్‌రాజ్, టియుసిఐ, హన్మేష్,ఐఎఫ్‌టియు విజయ్,కృష్ణారెడ్డి,విశ్వనాద్ పాల్గొన్నారు.

మోస్ట్ వాంటెడ్ సీరియల్ మోసగాడు అరెస్టు

-అనేక బెయిలబుల్ వారెంట్లు పెండింగ్

-ఆన్‌లైన్ మ్యాట్రిమోనియల్ స్కామ్‌ల పట్ల జాగ్రత్త వహించండి..

పంజగుట్ట, మార్చి 15 (ప్రభాతవార్త):
జూబ్లీ హిల్స్ పోలీసులు సంచలనాత్మక మోసగాడు జోగడ వంశీ కృష్ణ హర్ష చెరుకూరి (33) ను విజయమరియు ఆర్థిక మోసానికి సంబంధించిన అనేక కేసుల్లో పాల్గొన్నాడు. నిందితుడు వివాహ వెబ్‌సైట్‌లు మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అమాయక వ్యక్తులను, ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్నాడు.జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నకిలీ గుర్తింపులు: నిందితుడు హర్ష చెరుకూరి వంటి పేర్లను ఉపయోగించి విశ్వసనీయతను స్థాపించడానికి తెలియని వ్యక్తుల చిత్రాలను ప్రదర్శించడం ద్వారా షాది.కామ్, ఇన్‌స్టాగ్రామ్ మరియు ఫేస్‌బుక్‌ల లో మోసపూరిత ప్రొఫైల్‌లను సృష్టించాడు. మ్యాట్రిమోనియల్ సోషల్ మీడియా స్కామ్‌లు: అతను ధనవంతుడైన వ్యాపారవేత్తగా, ఐటీ ప్రొఫెషనల్‌గా లేదా వివాహం కోసం చూస్తున్న ఒక ఎన్నారైగా నటిస్తూ, వివాహానికి తప్పుడు వాగ్దానాలతో మహిళలను సంప్రదిస్తాడు.ఆర్థిక అవకతవకలు: విశ్వాసం పొందిన తర్వాత, అతను బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం, వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు మరియు వ్యాపార నష్టాలు వంటి అత్యవసర పరిస్థితులను కల్పించాడు, బాధితులను మోసగించి పెద్ద మొత్తంలో డబ్బును బదిలీ చేశాడు.బ్లాక్‌మెయిల్ దోపిడీ: బాధితులు తమ డబ్బును తిరిగి డిమాండ్ చేసిన తర్వాత, నిందితుడు నోటి ద్వారా దుర్భాషలాడడం, బ్లాక్‌మెయిల్ చేయడం మరియు బెదిరింపులకు పాల్పడ్డాడు, వ్యక్తిగత ఛాయాచిత్రాలను కలిగి ఉన్నానని పేర్కొన్నాడు, వాటిని తారుమారు చేసి ఆన్‌లైన్‌లో ప్రసారం చేస్తానని బెదిరించాడు.
5. మనీలాండరింగ్: మోసపోయిన డబ్బును బహుళ బ్యాంకు ఖాతాలు మరియు డిజిటల్ చెల్లింపు యాప్‌ల ద్వారా బదిలీ చేసి ఆన్‌లైన్ బెట్టింగ్ మరియు జూదంలో ఉపయోగించాడు. అతను గతంలో అనేక మోసం మరియు సైబర్ క్రైమ్ కేసుల్లో అరెస్టు చేయబడ్డాడు మరియు బెయిల్ పొందిన తర్వాత, వివిధ మారుపేర్లతో తన మోసపూరిత కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాడు.నిందితుడు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, విజయవాడ, ఖమ్మం మరియు ఇతర ప్రాంతాలలో 20 కి పైగా కేసులతో సంబంధం కలిగి ఉన్నాడు.

తాజా కేసు వివరాలు:
హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడు వివాహ బంధం పేరుతో ..10,94,827/ మోసపోయినట్లు తాజా ఫిర్యాదు చేశారు. స్కామ్ జరిగినట్లు గ్రహించిన ఆమె జూబ్లీ హిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది, దీనితో విస్తృత దర్యాప్తు జరిపి 13 032025న బెంగళూరులో నిందితుడిని అరెస్టు చేశారు. అరెస్టు సమయంలో, నేరంలో ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, వాటిలో వాట్సాప్ చాట్‌లు, నకిలీ ప్రొఫైల్‌లు మరియు బహ

ట్రాఫిక్ పోలీసులు చలాన జారీ చేయడం సరైంది కాదు : ప్రతాప్

మారేడ్‌పల్లిలో కుండల వా వ్యాపారికి నోటీసుజారీ చేస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్

కంటోన్మెంట్,మార్చి 15 ప్రభాతవార్త: మారేడ్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడి చలానలు జారి చేయడం సరైంది కాదని కుండల వ్యాపారి, ఫుట్‌పాత్ వ్యాపారుల సంఘం నేత కె.ప్రతాప్ తెలిపారు. శనివారం మారేడ్‌పల్లి కానిస్టేబుల్ ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఫుట్‌పాత్‌పై కుండల వ్యాపారం చేయడం సరైంది కాదని, అందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చలాన జారీ చేస్తున్నామని ప్రతాప్‌కు సూచించారు. ఈ సందర్భంగా బాధితుడు విలేకర్లతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి వేసవి కాలంలో కుండలు అమ్ముకుంటున్నామని జీవనం కొనసాగిస్తున్నామన్నారు. కుల వృత్తిపై ఆధారపడి రూ.3 లక్షల కుండలు కొనుగోలు చేసుకొని వేసవి సీజన్‌లో విక్రయిస్తుండగా ట్రాఫిక్ పోలీసులు తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి నోటీసులు జారీ చేశారని వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారం చేసుకుంటున్న వారిపై పోలీసులు మానవతా దృక్పదంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

కలుషిత తాగునీటి సరఫరా నివారించండి



సెక్షన్ ఏఈని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నేతలు

సికింద్రాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: జలమండలి న్యూబోయిగూడ సెక్షన్‌కు బదిలీపై వచ్చిన ఏఈ షేక్ సలీంను బన్సీలాల్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్‌రాజు ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. న్యూబోయిగూడ సెక్షన్ పరిధిలోని బస్తీలలో తాగునీటి కాలుష్యం, డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని త్వరితగతిని పరిష్కరించాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి న్యూబోయిగూడ సెక్షన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, నేతలు గజ్జల శ్రీను, సురేష్, టిల్లు, శివకుమార్, సలీం, రవి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లతో మహిళా దినోత్సవ సంబరాలు

ఆశావర్కర్లకు భహుమతులను అందజేస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, మార్చి 15 ప్రభాతవార్త : నాచారం డివిజన్‌లో ఆశా వర్కర్లతో కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ మహిళా దినోత్సవ సంబరాలను నిర్వహించారు.నాచారం డివిజన్లో పనిచేస్తున్న 26 మంది ఆశా వర్కర్లతో శనివారం కార్పోరేటర్ శాంతి సాయి జన్ శేకర్ మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేకర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు సమాజంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత కల్పిస్తున్న వారని తెలిపారు.ఈ సందర్భంగా కార్పోరేటర్ ప్రతి ఒక్క ఆశ వర్కర్లను శాలువాతో సత్కరించి బహుమతులు ప్రధానం చేశారు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీఈఈని కలిసిన మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మీ సుబ్బారావు

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీఈఈకి పొల్యూషన్‌పై వినతిపత్రం అందజేస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీఈఈ

నిజాంపేట్, మార్చి 15, ప్రభాతవార్త

బాచుపల్లి పరిసర ప్రాంత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కొంతమంది మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మీ సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం సనత్ నగర్‌లో వున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీఈఈని కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విచ్చలవిడిగా విడుదల చేస్తున్న రాశాయనిక వ్యర్థల విషయంలో ఫ్యాక్టరీలపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాలుష్యం కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చడం కష్టతరంగా మారుతుందన్నారు. విషవాయువుల విడుదలతో రాత్రిపూట స్థానిక ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారని తెలిపారు. అనంతరం సీఈఈ రఘు సానుకూలంగా స్పందిస్తూ బాచుపల్లిలో ధర్నా, రాస్తారోకో తరువాత బోర్డులో జరిగిన పరిణామాలను చెప్పుకొచ్చారు. అందులో ముఖ్యంగా వారు ప్రతిరోజు వివిధ ఫ్యాక్టరీలు తనిఖీ చేస్తున్నామని ట్రీట్మెంట్ ఎక్విప్మెంట్ కొన్ని మెయింటినెన్స్ లోపాలు గుర్తించామని వాటిని ఆధునికరణ చేయటానికి నోటీసులు అందజేయడం జరిగిందని తెలియజేశా రు. అలాగే విజిలెన్స్ టీం ను సాయంత్రం నాలుగు గంటల నుంచే రౌండ్స్ వేయుటకు ఆదేశించిన్నట్లు తెలిపారు. ప్రతిరోజు విజిలెన్స్ టీం కాలనీ రెసిడెన్స్ ని కలిసి కంప్లైంట్స్ తీసుకోవటం జరుగుతుందన్నారు.

మహిళా పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ

చీరలను పంపిణీ చేస్తున్న విద్యావతి జంపన ప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 15 ప్రభాతవార్తః

హోలీ వేడుకలను పురస్కరించుకొని మహిళా పారిశ్యుద్ధ కార్మికులకు మాజీ బోర్డు సభ్యురాలుజంపన విద్యావతి చీరలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా యాదవ్. కరణ్ సింగ్. శ్రీకాంత్. పవన్. బండి శ్రీనివాస్. శశి తదితరులు పాల్గొన్నారు.

బోధనా పద్ధతులలో మార్పులకు అనుగుణంగా ముందుకు సాగాలి

ప్రసంగిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మీసాల అప్పలయ్య

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనా పద్ధతులలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ముందుకు సాగాలని వక్తలు పేర్కొన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్ అంబబేదనకర్ ఇనిస్టిటీట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో ప్రస్తుతం శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఈ డిజిటల్ యుగానికి తగిన విధంగా ఎంబీఏ విద్యార్థులు ఉద్యోగవకాశాలకు అవసరమైన ముఖ్యమైన నైపుణ్యాలను బోధించే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మీసాల అప్పలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉద్యోగ జీవితంలో ఎదురయ్యే సంఘర్షణాత్మక సంఘటలను తీసుకొని, వాటినుంచి చాకచక్యంగా వ్యాపార సంస్థలను బయటకు నడిపే నైపుణ్య సాధన కు ఉపయోగపడే ఒక వినూత్న మార్గాన్ని విద్యార్థులకు నేర్పించారు. కంపెనీ పై అపవాదులు, కొత్తగా చేపట్టిన వ్యాపారానికి మూలధనాన్ని సంపాదించడానికి తలెత్తే సమస్యలు, కంపెనీ ఉద్యోగులు మూకుమ్మడిగా నిష్క్రమిస్తున్న సంక్షోభం లాంటి పరిస్థితుల్లో వ్యాపార నిర్వహణాధికారులు ఎలా మాట్లాడాలో నేర్పించారు. రోల్ ప్లే ద్వారా శిక్షణ పొందారు. పాల్గొన్న విద్యార్థుల నైపుణ్యపు మెరుగు తక్షణమే స్క్రీన్ పై కనబడేటట్టు, డిజిటల్ ఏర్పాటు చేశారు. భావ వ్యక్తీకరణ, ఉద్యోగం పై భక్తి, ఉద్వేగం లేని సంభాషణలు ఎలా చెయ్యాలో నేర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఫాకల్టీ డా ఎస్.శ్రీదేవి పర్యవేక్షించారు.

ఎలాంటి అనుమతులు లేకుండా వెలుస్తున్న విద్యాసంస్థలు..

-లక్షల్లో ఫీజులు దండుకుంటున్న ప్రీ ప్రైమరీ, ప్రైమరీ స్కూళ్లు..

నిజాంపేట్, మార్చి 15, ప్రభాతవార్త

అందరికీ ఉచిత ప్రాథమిక విద్య అందే విధంగా చూడడం ప్రభుత్వం యొక్క ప్రాథమిక విధి. 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్య తప్పనిసరి కానీ గవర్నమెంట్ పాఠశాలలో సరియైన మౌలిక వసతులు లేకపోవడం, టీచర్ల నియామకం జరగకపోవడం వంటి వివిధ కారణాలతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూళ్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనినే అలుసుగా తీసుకొని ప్రవేట్ స్కూల్ యజమాన్యాలు ఎలాంటి విద్యా ప్రమాణాలు పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాలలో ఫీజులను దండుకుంటూ ప్రాథమిక విద్యను ఒక వ్యాపార వస్తువుగా మార్చి వేయడం జరిగింది. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో వివిధ కాలనీలలో బండారి లేఔట్, రెడ్డి రెవెన్యూ, పాత గ్రామ పంచాయతీ, కేటీఆర్ కాలనీ ఇలా అనేక కాలనీలలో గల్లికి ఒక స్కూలు, చీకటి గదులలో పర్మిషన్ లేని బిల్డింగ్లలో ఫైర్ సేఫ్టీ ఎలాంటి అనుమతులు లేకుండా విద్యను వ్యాపార వస్తువుగా నడిపిస్తున్నారు. ఇలాంటి స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాల్సిన డీఈఓ, ఏంఈఓ అధికారులు కాసులకు కక్కుర్తి పడి చోద్యం చూస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో కార్పొరేషన్ లోని ప్రైవేట్ స్కూలు ఇస్టారీతిగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని అనుమతులు లేని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రైమరీ ఉన్నత పాఠశాలపైన వెంటనే చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్, ఫౌండర్ చైర్మన్, నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ పేర్కొన్నారు.

ముగిసిన హెబ్రోన్ చర్చి ట్రస్టు వ్యవస్థాపకుడు ఎఫ్‌సిఎస్ పీటర్ అంత్యక్రియలు

-దేశం నలుమూలల నుంచి హాజరైన క్రైస్తవులు

ఎఫ్‌సిఎస్ పీటర్ అంతిమయాత్ర నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: హెబ్రోను చర్చి ట్రస్టు వ్యవస్థాపకుడు బ్రదర్ ఎఫ్సిఎస్ పీటర్ అంత్యక్రియలు శనివారం సాయంత్రం నారాయణగూడలోని క్రైస్తవుల సమాధుల తోటలో నిర్వహించారు.. అనారోగ్యకారణంతో నాలుగురోజుల క్రితం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు సందర్శన నిమిత్తం చర్చి ప్రాంగణంలో ఉంచారు. శనివారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆయన భౌతికకాయాన్ని గోల్కొండ హెబ్రోన్ చర్చి నుంచి నారాయణగూడ వరకు అంతిమయాత్ర కొనసాగింది. పీటర్ విశ్రాంత ఉన్నతాధికారి కావడం, హెబ్రోను చర్చి ట్రస్టును స్థాపించి వివిధ హోదాల్లో పనిచేసిన నేపథ్యంలో కడసారి చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులు, క్రైస్తవులు తరలివచ్చారు. అంతిమయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్న క్రైస్తవులు భక్తిగీతాలను ఆలపిస్తూ, బైబిల్లో లోని వ్యాఖ్యాలను సువార్తను చాటుతూ ముందుకు సాగారు. కార్యక్రమంలో పీటర్ సతీమణి రాజేశ్వరి, కుటుంబ సభ్యులు, చర్చి ప్రతినిధులు, దైవసేవకులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

-జిఎం జాన్‌షరీఫ్

వేసవిలో మంచినీటి ఎద్దడిని నివారించాలని వినతిపత్రం అందచేస్తున్న ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్

బేగంబజార్,మార్చి 15ప్రభాతవార్త:

గోషామహల్ నియోజకవర్గంలో వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి నివారణకొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలనిగోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్‌కోరారు.ఈమేరకు బొగ్గులకుంట జలమండలి కార్యాలయంలో జిఎం జాన్ షరీఫ్ ను కలిసి వినతిపత్రం అందచేశారు.అందుకు డిజిఎం దిలీప్,గౌలిగూడ,హిందీనగర్,బొగ్గులకుంట మేనేజర్లతో కలిసి మంచినీటి ఎద్దడి నివారణపైప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని హామి ఇచ్చినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక నేత

హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: కేవలం శ్రమశక్తిపై ఆదారపడి జీవిస్తున్న మహిళలకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని సిఐటియు అంబర్‌పేట జోన్ కన్వీనర్ జి.రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిఐటియు ఆధ్వర్యంలో వైభవ్ కాలనీలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. మహిళా దినోత్సవం అంటే ఆ ఒక్కరోజునే గౌరవించి మిగిలిన 364 రోజులు అవమానపరచడం కాదని, మహిళలను చిన్న చూపు చూడరాదని, పురుషులతోపాటు అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. మహిళలు అభివృద్ధి చెందనప్పుడే కుటుంబాలు కూడా అభివృద్ధి చెందుతాయని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించడం నెర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు జె.కుమారస్వామి, నాయకులు కిరణ్మయి, ఆదిలక్ష్మి, మారక్క, రేణుక, సృజనా, ఇందిరా, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు

బోరబండ సైట్1 కాలనీలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్ఐఎం సీనియర్ నాయకులు నరసింగ్‌రావు.

యూసుఫ్‌గూడ, మార్చి 15, ప్రభాతవార్త : ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని ఎమ్ఐఎమ్ సీనియర్ నాయకులు నరసింగ్‌రావు అన్నారు. శనివారం బోరబండలోని సైట్1 కాలనీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో నిష్ట నియమాలతో ఉపవాస దీక్షలు చేపడతారని పేర్కొన్నారు.

బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన మహానాయకుడు కాన్షీరామ్

కాన్షిరామ్ జయంతిలో మాట్లాడుతున్న విజిఆర్

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: దేశంలో 85 శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికార సాధనకు తన జీవితాంతం ఉద్యమించిన గొప్ప నేత మాన్యశ్రీ కాన్షిరామ్ అని పొలిటికల్ జస్టీస్ ప్రంట్ చైర్మన్ వి.జి.ఆర్.నారగోని చెప్పారు. ఓబిసిలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్‌లు సాధించడానికి మండల్ కమిషన్ అమలు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించిన మహానీయుడు కాన్షిరామ్ అని అన్నారు. శనివారం నాడిక్కడ జరిగిన కాన్షిరామ్ 91వ జయంతిలో ఆయన ప్రసంగించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక మోడల్‌గా ప్రయోగం చేసి మాయవతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన గోప్ప నాయకుడు కాన్షిరామ్ అని, బహుజనుల హక్కుల కోసం ఉద్యమించిన మహానాకుడు కాన్షిరామ్ అని ఆయన కొనియాడారు. బహుజనులు కాన్షిరామ్‌ను స్ఫూర్తిగా తీసుకుని అగ్రకులాల కబంధ హస్తాల నుంచి రాష్ట్రం విముక్తి పొందడానికి బహుజనులంతా ఏకమై ఉద్యమించాలని నారగోని పిలుపునిచ్చారు. ఈ జయంతి కార్యక్రమంలో వివిధ పార్టీల సంఘాల నాయకులు కెబి శ్రీధర్, జి.ఎ.నేతాజీ, ఎంబి గోపి, నాగుల శ్రీనివాస్‌యాదవ్, జగదీష్‌యాదవ్, లక్ష్మణ్, ఎం.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వీరంతా కాన్షిరామ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కాన్షీరామ్‌కి భారతరత్న పురస్కారం ఇవ్వాలి

-భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివ కుమార్

కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్

తార్నాక మార్చి 15 ప్రభాతవార్త :

భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణములో బహుజన సిదాంతకర్త కాన్షీరామ్ 91 వ జయంతి వేడుకలను ఒ.యూలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివ కుమార్ మాట్లాడుతూ ఈ ఈ దేశం లోనీ అంటరానితనం, కులాతత్వం, పేదరిక నిర్మూలన జరగాలి అంటే రాజ్యాధికారంతోనే సాధ్యం అవుతుందని కాన్షిరాం చెప్పారని గుర్తు చేశారు. ఓటు హమారా, రాజ్ తుమ్ మారా నహి చాలేగా అనే నినాదం తో బహుజన సమాజం నీ చైతన్యపరిచి బహుజనులకి రాజ్యాధికారం రుచి చుపించిన మహనీయుడు కాన్షిరాం అన్నారు. దేశ ప్రజల కోసం తన జీవితం నీ త్యాగం చేసిన కాన్షిరాంకు భారత రత్న పురస్కారంతో సత్కారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ రాష్ట్రము లో బహుజన రాజ్యాధికారం తీసుకురావటమే కాన్షిరాంకు అసలు అయినా నివాళి అన్నారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా పాల్గొన్న బహుజన స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డా. కత్తి వీరన్న మాట్లాడుతూ రాజకీయాలను శాసించాల్సిన సంఖ్యా బలం కలిగినటువంటి ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలు లను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగజార్చినటువంటి మనువాద రాజకీయ పార్టీలపై నిప్పులు జరిగాడు. తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిజం బ్రాహ్మణిజం కలిగినటువంటి పార్టీలు కాదు పాలించాల్సింది ,బహుజన వాదం కలిగినటువంటి రాజకీయ పార్టీ అధికారం లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర సురేందర్, సైదులు, పర్రెపటి శోభనబాబు,కొప్పులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు, కార్పొరేటర్

అడ్డగుట్ట, మార్చి 15 ప్రభాతవార్తః

నిర్మాణ దశలో ఉన్న అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్‌ను స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు ఇతర అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. గత కొన్ని నెలలుగా పలు కారణాల వల్ల ఆగిన అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను అతి త్వరలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ప్రత్యేక చొరవతో పునః ప్రారంభిస్తున్నట్లు కార్పోరేటర్ తెలియజేశారు. సుమారు 1.45 కోట్ల వ్యయంతో పనుల ప్రారంభానికి ఏర్పాటను పూర్తి చేశామని ఆమె పేర్కొన్నారు. అడ్డగుట్టలో అత్యధికంగా పేద, మధ్యతరగతి ప్రజలే నివాసం ఉంటున్నందున వారు లక్షలు వెచ్చించి శుభకార్యాలు చేసుకోలేరని భావించిన పద్మారావు గౌడ్ ప్రత్యేక శ్రద్ధతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పూనుకోవడం జరిగిందని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తవడం వల్ల ఎంతోమంది పేద ప్రజలకు ప్రయోజనం జరుగుతుందని, అందులో భాగంగానే పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ తివారి, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు, సత్తయ్య గౌడ్,మనోహర్, ఎల్లయ్య, మహమ్మద్ ,మోహన్, మల్లేష్, రామప్ప చారి, శంకర్, ఇస్మాయిల్, నర్సింగ్, అయోధ్య, దేవయ్య ,రామస్వామి, నరేష్, శ్రీరాం నాయక్,రాజు, గోపి, తదితరులు పాల్గొన్నారు

మౌలిక వసతి సదుపాయాల కల్పన, గ్రంథాలయం ఏర్పాటు

కార్యక్రమంలో పాల్గొన్న పేరి నాగేశ్వరరావు

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను దత్తత తీసుకుని వాటిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ పేరి నాగేశ్వరరావు అన్నారు. సేవా దృక్పథంతో ఉన్న వారు ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని ముందుకు సాగితే విద్యనభ్యసించే వారికి ఉజ్వలమైన భవిష్యతునత ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే శనివారం నగరంలోని కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధిచేసే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. శనివారం పేరి నాగేశ్వరరావు నగరంలోని ఆయా పాఠశాలలను సందర్శించి వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. గత 11 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, కంప్యూటర్లు, మౌళిక వసతి సదుపాయాల కల్పన, గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికిగాను అవసరమైన వసతులు సమకూర్చడం జరుగుతుందని దుర్గాప్రసాద్ వివరించారు. సిఎస్ ఫండ్ ద్వారా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. లైన్స్ క్లబ్ హైదరాబాద్ శతాబ్ది, ఎన్సిఎల్ సహకారంతో, డాక్టర్ సీఎంఏ దుర్గాప్రసాద్ నేతృత్వంలో, పేరి నాగేశ్వరరావు ప్రోగ్రాం చైర్పర్సన్ గా కార్యక్రమాలను నిర్వహించారు. ఏవీఎస్ మూర్తి, బొగ్గరపు భాగ్యలక్ష్మి, పేరి విజయలక్ష్మి , అనిల్ కుమార్, కొండల్ రెడ్డి పర స్పర సహకారంతో పాటు ఈ స్కూల్లో రెండు బోర్లు వేయటానికి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ సహకరించి సహాయం చేశారు.

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : కొంతం దీపిక

అన్నదానం చేసు న్న మోండా కార్పోరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్,మార్చి 15 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. హోళీ వేడుకలు, మహిళా దినోత్సవాలను పురసస్కరించుకొని శనివారం పద్మారావు నగర్‌లోని శ్రీహన్‌మాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతిని ధులు మాన్విత్, శ్రీకర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రామారావునగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు

రామారావునగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మంచినీటి ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న గనమ్స్ ప్రతినిధులు.

యూసుఫ్‌గూడ, మార్చి 15, ప్రభాతవార్త : అంతార్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామారావునగర్ కమ్యూనిటీ హాల్ లో గనమ్స్ నారీ శక్తి మహిళా వృత్తి విద్యా విభాగం అగన్‌వాడీ కేంద్రం వారికి అవసరార్థం వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. గనమ్స్ గిఫ్ట్ ఏ నీడ్ అండ్ మేక్ ఏ స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదినేని కల్యాణి చౌదరి నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు లయన్ కిరణ్ కుమార్ హాజరయ్యారు. విశేష అతిథిగా లైయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మేరడ్‌మెట్ అధ్యక్షులు లయన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామారావునగర్ అధ్యక్షులు వెంకటయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గేయ కథా ప్రక్రియకు బాట వేసిన నారాయణ రెడ్డి

-ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:

సినీ పాటలు రాసిన వారు ఎందరో ఉన్నారు కానీ తెలుగు సారస్వతం లో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్న కొద్ది మంది సినీ గీత రచయితలలో సినారాయణ రెడ్డి ప్రముఖులు అని ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అన్నారు. గేయ కథా ప్రక్రియకు బాట వేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన సినారె సాహిత్యం విశ్వజనీనం అన్నారు. శనివారం రాత్రి చిక్కడపలల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయు

కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

మల్కాజిగిరి మార్చి15,ప్రభాతవార్త :
మల్కాజిగిరి బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వారి సూచన మేరకు జేఏసీ వెంకన్న, రామచర్ల నర్సింగ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కెసిఆర్‌ని అనుచిత వ్యాఖ్యలతో అవమానపరిచే విధంగా కేసీఆర్ చావును కోరుకునే విధంగా ముఖ్యమంత్రి దిగజారుడు రాజకీయాలతో తెలంగాణ ఆస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతూ కేసీఆర్ మరణాన్ని కోరుకునే విధంగా చేస్తున్న కామెంట్లకు నిరసనగా భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ నాయకులనీ తెలంగాణ సమాజాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడితే తగిన విధంగా బుద్ధి చెప్తామని మీ అహంకారాన్ని దించే విధంగా బారాస రాష్ట్ర సమితి మల్కాజిగిరిలో పోరాడుతామని నాయకులు ముక్తకంఠంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత రామ యాదవ్ రావుల అంజయ్య బద్దం పరశురాం రెడ్డి జగదీష్ గౌడ్ మురుగేష్ రాము యాదవ్ ఉస్మాన్ భాగ్యానందరావు చిన్న యాదవ్ నర్సింగ్ రావు బైరు అనిల్ శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిరాములు, శోభ రాధిక ఉపేందర్ బాబురావు శివ గౌడ్ సాయి గౌడ్ మల్లేష్ యాదవ్ శంకర్ సుమన్ నవాబ్ మారుతి, సంతోష్ గుప్తా, మురళి నాయుడు సంతోష్ నాయుడు గడ్డమీది రాజు శ్రీనివాస్ రెడ్డి రమ శ్రీలత హంస వేణి పాల్గొన్నారు.

జలమండలి ఎండిని కలిసిన కార్పొరేటర్

జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసిన మోలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ .

మల్కాజిగిరి మార్చి15,ప్రభాతవార్త :
డివిజన్లో డ్రైనేజీలకు గత కొన్ని సంవత్సరాలుగా నిధులు రావడం లేదని, పీబీ సూర్య నగర్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక కాలనీవాసులు ఏంతో ఇబ్బంది పడుతున్నారనీ జలమండలి ఎండి అశోక్ రెడ్డిని మోలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కలిసి వివరించారు. పెరిగిన జనాభా కి అనుగుణంగా డ్రైనేజీ పైపులు లేవని అంతేకాకుండా సంతోషిమానగర్, సుధా నగర్, ఆఫీసర్స్ కాలనీ, నెహ్రూ నగర్, హనుమాన్ నగర్ లాంటి కాలనీలలో కూడా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని గతంలో కూడా ఈ సమస్య గురించి ఎండి వద్దకు వచ్చినా కూడా పరిష్కారం అవ్వలేదని కార్పొరేటర్ ఎండికి గుర్తు చేశారు. ఈసారి నిధులు ఇచ్చి సమస్యని పరిష్కారం చేయాల్సిందిగా మోలాలి కార్పొరేటర్ కోరారు. ఇందుకు అశోక్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించారు. త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని కార్పొరేటర్ ధీమాను వ్యక్తం చేశారు.

దశల వారిగా అభివృద్ధి పనులు చేపడతా
- కార్పొరేటర్ లచ్చిరెడ్డి

కార్పొరేటర్ కు వినతిపత్రం అందజేస్తున్న గాయత్రీ నగర్ ఫేస్ 2.సంక్షేమ సంఘం నాయకులు

వనస్థలిపురం. మార్చి.15.ప్రభాతవార్త.
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ ఫేస్ 2 కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ని వారి కార్యాలయంలో కలసి కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో కరెంటు స్తంభాలు, డ్రైనేజ్ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్,ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్మెంట్ మరియు కాలనీలోకి ప్రవేశం మార్గం కోసం సాహెబ్ నగర్ స్మశాన వాటిక కరెంట్ ఆఫీస్ వద్ద నుంచి గాయత్రి నగర్ ఫేస్ 4 వరకు భూగర్భ డ్రైనేజ్ పనులు పూర్తయినందున నూతన రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు కోరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అతి త్వరలోనే కాలనీలో దశలవారీగా ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమేష్ కుమార్, ట్రెజరర్ శాంతి శ్రీ, అడ్వైజర్ రామ కృష్ణ గౌడ్,శ్రీ రాములు గౌడ్ మరియు తదితరులు ఉన్నారు.

అనుచితంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలి
- చెకోలేకర్ శ్రీనివాస్

చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ రాజుకు ఫిర్యాదు చేస్తున్న చెకోలేకర్ శ్రీనివాస్ తదితరులు

మలక్ పేట ,మార్చి 16, ప్రభాతవార్త:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మలక్ పేట నల్గొండ చౌరస్తాలో దహనం చేసి కించపరిచే విధంగా వ్యవరించిన బీఆర్ఎస్ నాయకుల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ చాదర్ ఘాట్ పీఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చేకోలెకార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గౌరవప్రదమైన హోదాలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కించపరిచే విధంగా వ్యవహరించిన బీఆర్ఎస్ నాయకుల పై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిషన్ సింగ్, మహమ్మద్ షకీల్, సాయి, డివిజన్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ గౌడ్,రాహుల్ సింగ్,రోహిత్, షాహిద్ ఖాన్, వికాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జీవో నం.118 పేరిట చెల్లని కాగితాన్ని ఇచ్చి మోసం

-ప్రభుత్వంతో మాట్లాడి మాకు న్యాయం చేయండి
-శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా
: మధు యాష్కీ గౌడ్
- కాలనీ సంఘాలు, నిపుణులతో పరిష్కార కోసం నివేదిక రూపొందించి సీఎంను కలుద్దాం..

కార్యక్రమంలో మాట్లాడుతున్న మధుయాష్కీ గౌడ్

వనస్థలిపురం. మార్చి.15.ప్రభాతవార్త.
జీవో నం.118 పేరిట పనికిరాని కాగితాన్ని చేతులో పెట్టి బి.యన్.రెడ్డి నగర్ వాసులను మోసం చేశారని.. ఇప్పటికీ అదే జీవోను ఇప్పిస్తామంటూ మోసపు మాటలు చెప్పటం విడ్డూరంగా ఉందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ పేర్కొన్నారు. శనివారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ లోని బి.యన్.రెడ్డి నగర్ ఫేజ్ 3 లోని హెచ్ఎండిఏ పార్క్, బి.యన్.రెడ్డి నగర్ ఆడిటోరియం వద్ద పార్కును సందర్శించారు. మార్నింగ్ వాకర్స్ ను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆడిటోరియంలో కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సమస్యలు విన్నారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. జీవో నం.118 ద్వారా తాము మోసపోయామని, భూ ఆక్రమణదారులలాగా చూపిస్తూ గత ప్రభుత్వం, అప్పటి ప్రజాప్రతినిధులు మాకు కన్వీనియన్స్ డీడ్ ను అందజేశారన్నారు. భవనాల రెగ్యులరైజేషన్ అని చెప్పి, ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేశారని .. మా భవనాలకు విలువ లేకుండా పోయిందని, లోన్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో మాట్లాడాలని మధుయాష్కీని కాలనీ వాసులు కోరారు. తమ సమస్య పరిష్కరిస్తే మధు యాష్కీ ఫోటో ప్రతి ఇంట్లో పెట్టుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. భూ అక్రమణా దారుల్లాగా పేర్కొంటూ, అప్పటి సీఎం ఫోటోలు పెట్టి కన్వియన్స్ డీడ్ ఇవ్వడం దుర్మార్గమన్నారు. చట్టపకారం అది ఎక్కడా చెల్లదు అన్నారు. రాజకీయ లబ్ధి కోసం మునుగోడు ఉప ఎన్నిక ఓట్ల కోసం గత ప్రభుత్వం, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హడావుడిగా జీవో నం.118 తీసుకువచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. మిగిలిన వారికి కూడా 118 జీ వో ద్వారా మళ్లీ కన్వినియెన్స్ డీడ్ లు ఇప్పిస్తానని మరోసారి మోసం చేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నాడని విమర్శించారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి, కలెక్టరు గారితో ఇప్పటికే ఈ విషయంపై మాట్లాడడం జరిగిందన్నారు. దిష్టిబొమ్మలాగా మాజీ సీఎం ఫోటోతో ఉన్న కన్వీనియన్స్ డీడ్ కాకుండా.. మీరు కష్టపడి కొనుక్కున్న ఆస్తికి పూర్తి హక్కు లభించేలా.. శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వంతో మాట్లాడుతాను అన్నారు. ఇప్పటికే ఈ విషయం సీఎం గారి దృష్టిలో ఉందని, సీఎం గారిని కలిసే కంటే ముందే.. కాలనీ సంక్షేమ సంఘాలు, అధికారులతో కలిసి పరిష్కారం కోసం ఒక నివేదికను రూపొందిద్దాం అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు మకుటుంబ సదాశివుడు , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, బుడ్డా సత్యనారాయణ, ఆయా డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, యువజన కాంగ్రెస్ నేత గణేష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వినయ్ పటేల్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , కేవీయన్ రెడ్డి , దాము మహేందర్ యాదవ్, స్వర్ణ మాధవి, వింజమూరి శ్రావణ్ రెడ్డి, కోటగిరి శ్రీనివాస్ , గుర్రం చంద్రశేఖర్ , కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పురుషోత్తం రెడ్డి , ధనరాజ్ , ప్రదీప్ రెడ్డి , దామోదర్ రెడ్డి , అనిల్ పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో మౌళిక సదుపాయాల కల్పన : బన్నాల గీత

ఉప్పల్, మార్చి 15 ప్రభాతవార్త :
చిలుకానగర్ డివిజన్‌లో మౌళిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు తీసుకుంటామని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం చిలుకానగర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు నేతలు కార్పొరేటర్ బన్నాల గీతను కలిసి పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నాగదేవత ఆలయం ఎదురుగా, చిలుకానగర్ గుట్టపై వీధులలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సిసి రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్, వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీనిపై కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ స్పందిస్తూ కొత్త పనులు చేపట్టేందుకు ప్రతిపాధనలు పంపించామని, నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బాలేందర్, శేఖర్, నవీన్, పాండు, నగేష్, సమద్, శ్రీకాంత్ యాదవ్, పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌కు విన్నవిస్తున్న కాలనీ వాసులు

మీర్‌పేట్ రాఘవేంద్రనగర్‌లో తాత్కాలిక ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు

సరూర్‌నగర్, మార్చి 15 ప్రభాతవార్త:
మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 45వ డివిజన్ కిందకు వచ్చే రాఘవేంద్రనగర్ కాలనీలో కొత్తగా ఏర్పాటైన తాత్కాలిక ఆధార్ సేవా కేంద్రాన్ని అవసరమైన స్థానిక డివిజన్‌వాసులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్ కోరారు. కాలనీ కమ్యూనిటీ హాల్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం అందించే సేవలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సోమవారం వరకు ఇక్కడి ఆధార్ సేవా కేంద్రం అందుబాటులో ఉంటుందనీ ఈ నేపథ్యంలో అవసరమైన వారు ఈ కేంద్రానికి వచ్చి సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. నూతన ఆధార్ కార్డు కోసం అదే విధంగా ఆధార్‌లో సవరణలు అవసరమైన వారు ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలని మాధవి కోరారు.

ఆధార్ కేంద్రాన్ని సందర్శించిన మాజీ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్

ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా: మురుకుంట్ల

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న అరవింద్‌శర్మ, నగేష్

ఎల్.బి.నగర్, మార్చి 15 ప్రభాతవార్త:
ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పేర్కొన్నారు. శాసనసభ నుండి మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంతకల్ల జగదీశ్‌రెడ్డిని అకారణంగా సస్పెండ్ చేసినందుకు నిరసనగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో మురుకుంట్ల అరవింద్‌శర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రజా సమస్యల లేవనెత్తితే అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజాస్వామ్య విలువలను పాతరేస్తూ నిరాధారమైన ఆరోపణలతో సస్పెండ్ చేయడం దారుణమన్నారు. ప్రబుత్వ నియంత్రిత్వ పోకడలు మానుకోవాలని, సస్పెండ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, కొంద్ర శ్రీనివాస్, జగన్మోహన్‌రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, మురళీధర్‌రెడ్డి, బండారి మల్లేష్‌ముదిరాజ్, సంతోష్‌రజక, శివ నాయక్, కృష్ణానాయక్, తదితరులు పాల్గొన్నారు.

జైపురి కాలనీ ప్రబుత్వ పాఠశాలలో ఏఐ కోర్సు ప్రారంభం

ఏఐ కోర్సులు ప్రారంభిస్తున్న అరుణసురేందర్‌యాదవ్

ఎల్.బి.నగర్, మార్చి 15 ప్రభాతవార్త: నాగోల్ డివిజన్ పరిధిలోని జైపురి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు అర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ కోర్సును శనివారం ప్రధానోపాధ్యాయుడు బత్తుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథులుగా హాజరైన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రవీందర్ రాజు, ఎంఈఓ రామారావు, నాగోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మి దేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యను అందించడం అభినందనీయం అన్నారు. ప్రబుత్వ పాఠశాలల విద్యార్థుల పఠనా సామర్థ్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో, ప్రబుత్వ పాఠశాలల్లో ఏఐని ప్రవేశపెట్టాలని నిర్ణయించారన్నారు. ఈ ప్రయోగాత్మక నిర్ణయం ద్వారా విద్యార్థుల బుద్ధి వికాసాన్ని పెంపొందించడం తో పాటు, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో వరలక్ష్మి, అనంతరెడ్డి, మేరీబ్యూల, మల్లేష్, రమాదేవి, సుధారాణి, సబిత, సీమ, భరత్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ పునః నిర్మాణానికి గడ్డం సాయి విరాళం

రామంతాపూర్, మార్చి 15
ప్రభాతవార్త :
రామంతాపూర్‌లో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం పునః నిర్మాణానికి బిజెపి సీనియర్ నేత గడ్డం సాయికిరణ్ శనివారం రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ మేరకు ఆలయ కమిటి నేతలకు చెక్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధికి తమ వంతు చేయూత అందిస్తామని తెలిపారు. ఆలయంలో భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు రాఘవేంద్రనాయక్, రేవు నరసింహా, నగేష్ గుప్త, ఎం.దయాకర్‌రెడ్డి, వంగాల సంతోష్‌గుప్త, రామలింగేశ్వర్, లింగంగౌడ్, అరుణ్‌సాయి, నాంచారి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ పునః నిర్మాణానికి విరాళం అందజేస్తున్న బిజెపి నేత గడ్డం సాయికిరణ్ తదితరులు

మహనీయుల జయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

ఆర్. కృష్ణయ్య తో కలిసి కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కూరెల్ల మహేష్ కుమార్ తదితరులు

మలక్ పేట ,మార్చి 16, ప్రభాతవార్త:
తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ళ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆర్. కృష్ణయ్య చేతులు మీదుగా మహనీయుల జయంతి ఉత్సవాలు అన్నదాన కార్యక్రమం యొక్క వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఎ వ్యవస్థాపక అధ్యక్షులు కురెళ్ళ మహేష్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ మేడి రాజన్న, నగర జాయింట్ సెక్రటరీ నీర్మల సతీష్ మహాజన్, నగర జనరల్ సెక్రెటరీ కురెళ్ళ ఉదయ్ కుమార్, నగర కమిటీ సభ్యులు వీరేందర్ సాత్విక్,అనిల్, ఉదయ్,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

పేద ప్రజల సంక్షేమానికి కృషి
-ఎంబిటీ అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్

పేద ప్రజలకు వివిధ పండ్లతో కూడిన తోపుడు బండ్లను అందజేస్తున్న ఎంబిటీ అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్ తదితరులు

మలక్ పేట ,మార్చి 16, ప్రభాతవార్త: పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమాన్ని కృషి చేస్తున్నామని ఎంబిటీ అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్ పేర్కొన్నారు. చంచల్ గూడ లోని ఎంబిటీ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పలువురు పేద ప్రజలకు వివిధ రకాల పండ్లతో కూడిన తోపుడుబండ్లను ఆయన ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పలువురికి తోపుడుబండ్లను అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలను అనూహ్య స్పందన వస్తోందని వివరించారు. పలు సంవత్సరాల నుంచి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజా దర్బార్ కార్యక్రమంలో వేలాదిమందికి తమ వంతు సహాయ, సహకారాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

యాసిడ్ దాడికి పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శిక్షించాలి
-కార్పొరేటర్ జంగం శ్వేత

దాడి జరిగిన తీరును తెలుసుకుంటున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:
భూలక్ష్మి దేవాలయంలోని అకౌంటెంట్‌పై యాసిడ్ దాడికి పాల్పడిన నిందితుడిని వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దేవాలయానికి వెళ్లి యాసిడ్ దాడి జరిగిన తీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిసిపి కాంతిలాల్ పాటిల్, ఎసిపి వెంకన్న నాయక్‌ను కలిసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం.

ఉప్పల్, మార్చి 15 ప్రభాతవార్త :
ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భారతి కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు చింతశివ ఆదినారాయణ శిష్య బృందం ఆధ్వర్యంలో శనివారం కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబపరుకు, కులుకగా నడవరో, అలరులు కురియగా, గరుడగమన, భామా కలాపం, జతిస్వరం, నరసింహాకౌతం, శివాష్టకం, జయజయ దుర్గే, యమునా తటాక, భో శంభో, మరకత, మణ మయ, లేఖ, కుండాపై నృత్యం తదితర అంశాలను కళాకారులు వసుద, శ్రావణి, ప్రియ, శ్రావ్య ,శ్రీహరిత, సంయుక్త, నిలోత్పల, లేఖశ్రీ, లోహిత, చర్విత, నివేది, స్నేహిత, సహస్ర, నందిక, వంశిక, లౌక్య ప్రియా, నందిని, తన్విరెడ్డి, వసు ప్రియా, తదితరులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. నాట్య గురువు యక్ష గాన కంటివర డా.పసుమర్తి శేషుబాబు, కళారత్న డా. వనజ ఉదయ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకా రులను సత్కరించారు.

మూసి ప్రాంతంలో దొమల బెడద: పవన్

రజినినీ సన్మానిస్తున్న పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, మార్చి 15 ప్రభాతవార్త: మూసి పరివాహక ప్రాంతంలో దొమల బెడద నుంచి నివారణ కల్పించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. న్యూ నాగోల్ కార్పొరేటర్ కార్యాలయంలో అంటమాలజీ జోనల్ హెడ్ రజినీ, అంటమాలజీ సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రతిరోజు కాలనీలలో ఫాగింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దొమల బెడదతో ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అంటోమాలజీ ఎఈ రాంబాబు, సూపర్వైజర్ రుక్కయ్య, ఫాగింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటిహాల్ నిర్మించాలని ఎంపి ఈటలకు వినతి



బీరప్పగడ్డలో కమ్యూనిటిహాల్ నిర్మించాలని ఎంపి ఈటల రాజేందర్‌కు విన్నవిస్తున్న బిజెపి నేతలు గోనె శ్రీకాంత్ తదితరులు

ఉప్పల్, మార్చి 15 ప్రభాతవార్త : ఉప్పల్ బీరప్పగడ్డలో కమ్యూనిటిహాల్ నిర్మించాలని శనివారం మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసి పలువురు నేతలు విన్నవించారు. చిలుకానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నేతలు పిట్ట శ్రీనివాస్, రాచకొండ శివకుమార్, లక్ష్మినారాయణ, సామల కృష్ణ తదిరతులు ఎంపిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీరప్పగడ్డలో కమ్యూనిటిహాల్‌కు స్థలం ఉందని, అందులో కొత్తగా హాల్ నిర్మించేందుకు నిధులు ఇవ్వాలని సూచించారు. దీనిపై ఎంపి ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.

చిలుకేశ్వర ఆలయ నిర్మాణానికి కొంపల్లి రవీందర్ విరాళం

చిలుకేశ్వర ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న కొంపల్లి రవీందర్ తదితరులు

ఉప్పల్, మార్చి 15 ప్రభాతవార్త : చిలుకానగర్‌లోని హరిహర క్షేత్రం, చిలుకేశ్వర అంజనేయ గాయత్రి మాత ఆలయం నిర్మాణానికి చిలుకానగర్ బిఆర్ఎస్ సీనియర్ నేత కొంపల్లి రవీందర్ రూ.2లక్షల 51వేల విరాళం అందజేశారు. ఈ మేరకు శనివారం ఆలయ కమిటి అధ్యక్షుడు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, ఉప కోశాధికారి అడెపు అంజయ్య, గోనె అంజయ్య, ఆర్.బలరామ్, కావలి నరసింహా తదితరుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శనివారం క